నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శనివారం
19 ఏప్రిల్
2025
పేజీలు 8

గుంటూరు
పల్నాడు

- గుంటూరు- బాపట్ల హైవేకి మోక్షం
- తగ్గనున్న ట్రాఫిక్ కష్టాలు
- ప్రకాశం, నెల్లూరు, చెన్నై మార్గంలో ప్రయాణం సులభం
- గుంటూరు బాపట్ల మధ్య 52 కిలోమీటర్ల రోడ్డు హైవేగా విస్తరణ

## నేషనల్ హైవేలుగా రెండు రహదారుల విస్తరణకు

# గ్రీన్ సిగ్నల్



ఉమ్మడి గుంటూరు జిల్లాలో రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గుంటూరు నుండి బాపట్ల, గుంటూరు నుండి నాగులుప్పలపాడు వరకు రోడ్లను విస్తరించనున్నారు. ఈ రెండు రోడ్లు విస్తరిస్తే సముద్ర తీర ప్రాంతానికి వెళ్లేందుకు మార్గం సుగమం అవుతుంది. వాహనాల రద్దీని తగ్గించడానికి, ప్రయాణాన్ని సులభతరం చేయడానికి ఈ నిర్ణయం తీసుకున్నారు. రోడ్ల విస్తరణకు సంబంధించి సర్వే చేస్తున్నారు. త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి.

**గుంటూరు బాపట్ల హైవే విస్తరణ**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం రోడ్లతో కనెక్టివిటీని పెంచే ప్రయత్నంలో ఉన్నారు.. ఈ మేరకు ఉమ్మడి గుంటూరు జిల్లాలో

మిగతా 3వ పేజీలో



**గుంటూరు నుండి బాపట్ల, గుంటూరు నుండి నాగులుప్పలపాడు వరకు రెండు ప్రధాన రహదారులను పూర్తికా నేషనల్ హైవేలుగా విస్తరించి ఎందుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు నేషనల్ హైవే అధారిటీ అధికారులు ముమ్మరంగా కసరత్తు చేపట్టారు. ఈ రూట్‌లోనే, ఆ జిల్లాలకు మహర్దశ పట్టనుంది. గుంటూరు నుండి వయా పొన్నూరు మీదుగా బాపట్ల వరకు ఈ రోడ్డును పూర్తిస్థాయిలో విస్తరించనున్నారు. గతంలో నిర్వహించిన సర్వేను మరోసారి అధికారులు పరిశీలించనున్నారు. ఈ రెండు రోడ్లను హైవేలుగా విస్తరిస్తే సముద్ర వీర ప్రాంతాల వద్దకు త్వరగా చేరుకునే అవకాశం ఉంటుంది. ట్రాఫిక్ కష్టాలు కూడా తీరతాయి. ఇప్పటికే చాలా భాగం సరే పూర్తయింది. త్వరితగతిన పనులు చేపట్టనున్నారు. గుంటూరు నుంచి బాపట్ల వరకు ఉన్న సుమారు 51 కిలోమీటర్ల మేరకు రోడ్డుపై నిత్యం ట్రాఫిక్ కష్టాలు ఎదురవుతున్నాయి. ఈ హైవే ని పూర్తి చేస్తే కష్టాలు తొలుగుతాయి. బాపట్ల సూర్యలంక బీచ్ కి కూడా పర్యాటకుల రాకపోకలు సులభంగా మారుతాయి. బాపట్ల, నెల్లూరు, ప్రకాశం, చెన్నై వెళ్లేందుకు ఈ మార్గం బాగా అనుకూలిస్తుందని అధికారులు చెబుతున్నారు....**

**- గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



## ప్రధాని పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**గుంటూరు, మేజర్ న్యూస్ :** తుళ్లూరు మండలం వెలగపూడి సచివాలయం సమీపం అమరావతి పరిధిలో వివిధ శంఖుస్థాపన కార్యక్రమాల్లో మే 2 వ తేదిన ప్రధాని నరేంద్ర మోడి పాల్గొంటున్న నేపథ్యంలో అక్కడ ఏర్పాట్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, ఎక్సైజ్ కమీషనర్ నీషాంత్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఏ భార్గవ్ తేజ, ఎంటిఎంసి కమీషనర్ అలీమ్ భాష, ఆర్‌డిఓ కె.శ్రీనివాస రావు పరిశీలించారు. హెలిప్యాడ్ ఏర్పాట్లు, సభా ప్రాంగణం వద్ద చేపట్టవలసిన ఏర్పాట్లు , వీవీఐపీ లు ప్రయాణించే మార్గాలకు సంబంధించి ప్రాంతాలను పరిశీలించి చేపట్టవలసిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించి సూచనలు జారీ చేశారు. భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడి పాల్గొననున్న రోడ్ షో దారిని జిల్లా కలెక్టర్, అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించి చేపట్టవలసిన


మిగతా 3వ పేజీలో

## త్వరలో అమరావతిలో

# ఐదు భారీ టవర్లు నిర్మాణం

**గుంటూరు, మేజర్ న్యూస్ :** అమరావతిలో నిర్మాణ పనులు మొదలయ్యాయి. మే 2వ తేదీన అధికారికంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా అమరావతి రీలాంచింగ్ కార్యక్రమం నిర్వహించనున్నారు. మరోవైపు అమరావతి నిర్మాణంలో మరో కీలక అడుగు పడింది. అమరావతి నిర్మాణంలో కీలకమైన సచివాలయ టవర్ల నిర్మాణానికి టెండర్లు పిలిచారు. సచివాలయ టవర్ల నిర్మాణానికి సీఆర్డీఏ టెండర్లను ఆహ్వానిస్తోంది. సచివాలయంలో 4 టవర్లు, హెచ్‌వోడీ కార్యాలయానికి ఒక టవర్ చొప్పున రూ. 4,668 కోట్లతో అమరావతిలో ఐదు టవర్లు నిర్మించనున్నారు. ఈ టవర్ల నిర్మాణం కోసం సీఆర్డీఏ టెండర్లను ఆహ్వానిస్తోంది. ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో 1, 2 టవర్ల నిర్మాణం కోసం రూ.1,897 కోట్లు, 3, 4 టవర్ల నిర్మాణం కోసం

మిగతా 3వ పేజీలో



## విజేతలకు బహుమతుల ప్రధానం చేసిన ఎమ్మెల్యే జూలకంటి



**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ :** మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని స్థానిక ఎస్ కే బి ఆర్ కళాశాల గ్రౌండ్ నందు ఏర్పాటు చేసి రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ఎమ్మెల్యే జూలకంటి చేతులు మీదిగా శుక్రవారం బహుమతులు ప్రధానం జరిగింది. మొదటి విజేతగా నిలిచిన శ్రీ నిదానంపాటి లక్ష్మీ అమ్మవారి క్రికెట్ టీం, అడిగొప్పల వారికి రూ. 50,116 నగదు పురస్కారం తోపాటు ట్రోఫిని ఎమ్మెల్యే జూలకంటి చేతులు మీదిగా అందుకున్నారు. అదేవిధంగా రెండో విజేతగా నిలిచిన బీ.ఎస్.ఆర్ యూత్, మాచర్ల వారికి రూ. 30,116 నగదు పురస్కారం తోపాటు ట్రోఫి, మూడో విజేతగా డార్క్ నైట్స్, మాచర్ల వారు నిలవగా.. వారికి రూ.20,116 నగదు పురస్కారం తోపాటు ట్రోఫిని ఎమ్మెల్యే అందజేశారు. ఈ మెగా ట్రోర్నిలో బీ.ఎస్.ఆర్ యూత్ నుంచి మ్యాన్ ఆఫ్ ది సీరిస్ గా నిలిచిన కృష్ణకు రూ. 3,016 మరియు ట్రోఫి, అడిగొప్పల టీం నుంచి ఉత్తమ బ్యాట్స్ మ్యాన్‌గా నలిచిన అశోక్‌కు రూ. 2,016, బీ.ఎస్.ఆర్ యూత్ నుంచి ఉత్తమ బౌలర్ గా నిలిచిన సైదారావుకు రూ. 2,016 నగదు, ట్రోఫీలను ఎమ్మెల్యే అందజేశారు. తన జన్మదినాన్ని పురస్కరించుకుని యువతలో క్రీడా స్పూర్తిని నింపేందుకు రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నీని విజయవంతంగా నిర్వహించి.., నగదు బహుమతులను ప్రకటించిన టీడీపీ యూవ నాయకులు గౌతమ్ రెడ్డి, అక్కిరెడ్డి, టీడీపీ నాయకులు దుర్గెంపూడి శశిభూషన్ రెడ్డి, బోయ వెంకటరామిరెడ్డి లను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు.

## బీసీలు, యాదవుల జీవితాలలో వెలుగులు నింపేందుకు కృషి చేస్తున్న సీఎం

**-ఏపీ యాదవ కార్పొరేషన్ చైర్మన్ గోళ్ళ నరసింహ యాదవ్**



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** బీసీలు, యాదవుల జీవితాలలో వెలుగులు నింపే దిశగా ఎన్డీఏ ప్రభుత్వం పని చేస్తుందని ఆంధ్రప్రదేశ్ యాదవ కార్పొరేషన్ చైర్మన్ గోళ్ళ నరసింహ యాదవ్ అన్నారు. నవులూరులో శుక్రవారం టీడీపీ నాయకులు బత్తుల వెంకటేశ్వరరావు మనవడు జస్వంత్ రఘురామ్ నూతన వస్త్ర బహూకరణ వేడుకలలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బడ్జెట్లో బీసీలకు 876 కోట్ల రూపాయలు కేటాయించడం హర్షణీయమన్నారు. బడ్జెట్ లో కేటాయించిన నిధులను ఏబీసీడీఈ గ్రూపులుగా విభజించగా డీ గ్రూపులోని 20 కులాలకు సుమారు రూ. 200 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వెనుకబడిన వర్గాల జీవితాలలో వెలుగు నింపేందుకు కుల వృత్తులను అభివృద్ధి పరచడానికి ఆదరణ పథకం ద్వారా ఆదుకోవడానికి రూ.1000 కోట్లు ఖర్చు చేయడానికి నిర్ణయించడం జరిగిందన్నారు. గత ఏడాది బీసీలకు తొలివిడతగా భారీగా రుణాలు మంజూ చేశారన్నారు. 2025- 26 లో కూడా ఎన్డీఏ ప్రభుత్వం బీసీలు, యాదవుల జీవితాల్లో వెలుగు నింపేందుకు గణనీయమైన నిధులు కేటాయించిందన్నారు. తిరుపతిలోని యాదవ భవనం నిర్మాణం జరుగుతుందని, భవన నిర్మాణానికి అవసరమైన ఖర్చులు అదనంగా కార్పొరేషన్ ఏ విధంగా పెట్టే విషయం పరిశీలిస్తుందన్నారు. అలిపిరి శ్రీవారి పాదాల చెంత శ్రీవారి తొలి దర్శనం చేసుకున్న శరభయ్య యాదవ్ విగ్రహ ప్రతిష్ట పై కూడా కార్పొరేషన్ సమావేశంలో తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్, టీడీపీ నాయకులు రుద్రు కోటేశ్వరరావు, బత్తుల సాంబశివరావు, శ్రీనివాసరావు, వెంకటేష్, మస్తాన్ యాదవ్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఇలా నిర్ణయం.. అలా అమలు..

- విమర్శకుల నోళ్లకు తాళం!
- సచివాలయం, హైకోర్టు, ఉన్నతాధికారుల కార్యాలయాలకు సీఆర్‌డీఏ ఆమోదం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

కీలకమైన సచివాలయం, హైకోర్టు, ఉన్నతాధికారుల కార్యాలయాలకు సంబంధించిన భవన నిర్మాణాలకు క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ(సీఆర్ డీఏ) టెండర్లన ఇలా నిర్ణయం.. అలా అమలు: విమర్శకుల నోళ్లకు తాళం! అమరావతి రాజధాని విషయంలో విమర్శకుల నోళ్లకు తాళం వేసేలా చంద్రబాబు ప్రభుత్వం సంచలన దిశగా అడుగులు వేసింది. ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటే.. అమలు చేసేందుకు కొంత సమయం పడుతుంది. ఇది సహజం. యంత్రాంగంలో కదలిక, నిర్ణయాల తీరు వంటివి ఆధారంగా సదరు కార్యాచరణ ఉంటుంది. అయితే.. అమరావతి రాజధానిలో ఐకానిక్ భవనాల నిర్మాణా నికి సంబంధించి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను 24 గంటలు కూడా గడవకముందే.. అమలులోకి వచ్చాయి. మంగళవారం రాష్ట్ర మంత్రి వర్గం.. అమరావతి నిర్మాణాలకు సంబంధించి నిర్ణయాలు తీసుకుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన భేటీ అయిన మంత్రి వర్గం.. ఐకానిక్ టవర్లను నిర్మించేందుకు ఆమోద ముద్ర వేసింది. అంటే.. గత రెండు రోజుల క్రితం అధికారులు కార్యాచరణ ప్రకటించారు. కీలకమైన సచివాలయం, హైకోర్టు, ఉన్నతాధికారుల కార్యాలయాలకు సంబంధించిన భవన నిర్మాణాలకు క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ(సీఆర్ డీఏ) టెండర్లను పిలిచింది. సచివాలయానికి 4 టవర్లు, ఉన్నతాధికారుల(హెచ్‌వోడీ) కార్యాలయానికి ఒక టవర్ కు సంబంధించి టెండర్లను ఆహ్వానించింది. వీటిలో పాల్గొనే వారు.. సంబంధిత నిబంధనలకు లోబడి వ్యవహరించాలని పేర్కొంది. ఈ రెండు టెండర్ల సీల్డ్ బిడ్లను కూడా.. వచ్చే నెల 1న తెరవనున్నారు.

**ఏయే టవర్‌కు ఎంతెంత ఖర్చు..**

హెచ్‌వోడీ టవర్ నిర్మాణానికి రూ.1,126 కోట్లు

సచివాలయం 1, 2 టవర్ల కోసం రూ.1,897 కోట్లు.

సచివాలయం 3, 4 టవర్ల కోసం రూ.1,664 కోట్లు.

మొత్తంగా 5 టవర్ల నిర్మాణానికి రూ.4,668 కోట్లను ఖర్చు చేయనున్నారు.

**ఎన్నెన్ని అంతస్థులు?**

నిర్మించబోయే ఐకానిక్ టవర్లకు ముందుగానే అనుకున్న ప్రకారం.. అంస్థులను కూడా నిర్ణయించారు. దీని ప్రకారం.. ఉన్నతాధికారులు ఉండే హెచ్‌వోడీ టవర్‌ను 45 అంతస్థులతో నిర్మిస్తారు. సచివాలయానికి సంబంధించిన 4 టవర్లను ఒక్కొక్కటీ 40 అంతస్థులతో నిర్మిస్తారు. వీటి నిర్మాణానికి రెండున్నరేళ్ల గడువు విధించారు. అత్యధికంగా మరో ఆరు మాసాలు పొడిగించే వెసులుబాటు ఉంది

# నైపుణ్యాలు పేంచేందుకే ఉచిత శిక్షణ కార్యక్రమం

**-మానవ సేవా సంస్థ అధ్యక్షులు వంగర సురేష్**




**మంగళగిరి, మేజర్ న్యూస్ :** విద్యార్థులు నైపుణ్యత పెంచుకునేందుకు ఎస్ ఏ పి ఎస్ డి శిక్షణ తరగతులు దోహపడతాయని మానవ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వంగర సురేష్ అన్నారు. మానవ సేవ సంస్థ ప్రధాన కార్యదర్శి తిరుమల శెట్టి కొండలరావు కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వంగర సురేష్ మాట్లాడుతూ.. ఇంటర్, డిగ్రీ, పీజీ కోర్సులు పూర్తి చేసిన వారు, వివిధ రంగాల్లో ఉన్న నిపుణులు ఈ కోర్సులు నేర్చుకునేందుకు అర్హులని తెలిపారు. వారానికి రెండు రోజులు మూడు నెలల పాటు ఈ కోర్సును ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. తాడేపల్లి లోని మానవ సేవా సంస్థ కార్యాలయంలో ఈ ఉచిత కోర్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శి తిరుమల శెట్టి కొండలరావు మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలోని విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నైపుణ్యాలు పెంచుకున్న వారికి మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఉద్యోగాలు పొందేందుకు తగిన మార్గదర్శకాన్ని కూడా తమ సంస్థ ద్వారా అందిస్తామని తెలిపారు.

# జనసేవా దళ్ వాలంటరీల సేవలు విశిష్టమైనవి

**జనసేవా దళ్ రాష్ట్ర కన్వీనర్ గుజ్జుల ఈశ్వరయ్య**



**మంగళగిరి, మేజర్ న్యూస్:** జాతీయ విపత్తులు , ప్రకృతి విపత్తులు, అకాల వరదలు సంభవించినప్పుడు జనసేవా దళ్ వాలంటరీలు విశిష్ట సేవలు అందిస్తారని జనసేవా దళ్ రాష్ట్ర కన్వీనర్ గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. శుక్రవారం మంగళగిరి మండలం చినకాకాని గ్రామంలో జరుగుతున్న జనసేవా దళ్ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులకు హాజరై సందర్శించి అనంతరం ఆయన మాట్లాడుతూ సిపిఐ నేతృత్వంలో సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వరరావు నాయకత్వంలో భారతదేశంలో పీపుల్స్ క్రాప్స్ అనే జనసేవా దళ్ ఆర్గనైజేషన్ను తో దీనిని ఆర్గనైట్ చేయడం జరిగిందని అన్నారు. నాటి నుంచి నేటి వరకు భారతదేశంలో అన్ని ప్రాంతాలలో కూడా 18 సంవత్సరాల నుంచి 49 సంవత్సరాలలోపు వయసు ఉన్న యువతి యువకులకు, శారీరక దారుఢ్యం సోషల్ ఆక్టివిటీస్ లో వీరిని భాగస్వాములు చేస్తూ, ఏదైనా విపత్కరమైన పరిస్థితులు సంభవించినప్పుడు లేదా మరి ఏ ఇతర ప్రమాదాలు జరిగిన సందర్భాలలో వేరే వారి కోసం ఎదురు చూడకుండా ఈ జన సేవా దళ్ సైనికులు సహాయ కార్యక్రమాలలో పాల్గొనేటువంటి ఒక మంచి ఉద్దేశం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఆయన అన్నారు. అదే సందర్భంలో దేశానికి పెద్ద ఎత్తున మతోన్మాద ప్రమాదం పొంచి ఉన్నటువంటి నేపథ్యంలో రాజ్యాంగాన్ని విధ్వంసం చేసేటువంటి పాలకవర్గాలు ఒకవైపు పెట్టలేకపోతున్న తరుణంలో పాలకవర్గాలు న్యాయం చట్టం వారి విపరీతమైన జోక్యం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల యొక్క మానవ హక్కుల భంగం కలిగించే సందర్భాలలో జనసేవా దళ్ క్యాడర్ సుసిద్ధులైనటువంటి వారిని శరీరక దారుఢ్యంతో కూడిన సైన్ధాంధిక కూడిన సైనికులను ఈ రాష్ట్రంలో దాదాపుగా 5,000 మందిని కమ్యూనిస్టు పార్టీ తయారు చేయడానికి సిద్ధమై ఈ యొక్క ఇన్ స్ట్రక్టర్ శిక్షణను నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ఈ శిక్షణ అనంతరం రాష్ట్రంలో ఉన్నటువంటి 26 జిల్లాలలో యువతి యువకులకు అందరికీ కూడా ఈ శిక్షణ ఇచ్చి ఈ సంవత్సరం డిసెంబర్ 26వ తారీఖున ఖమ్మంలో జరిగే సిపిఐ 100 సంవత్సరాల వార్షికోత్సవాల ముగింపు సందర్భంగా లక్షలాదిమంది జనసేవా దళ్ సైనికులు భారతదేశ వ్యాప్తంగా ఖమ్మం నడిబొడ్డున కవాతు తొక్కటానికి సిద్ధం కాబోతున్నారని జనసేవా దళ్ లక్షలాది మందితో ఈ సైన్యాన్ని తయారుచేసి దేశంలో ఉన్నటువంటి ప్రజల యొక్క మానవ హక్కులను కాపాడేటటువంటి క్రమంలో కూడా , ప్రజలకు ప్రజా ఉద్యమాలకు అండగా నిలిచేటువంటి లక్ష్యంతో ఈ యొక్క జన సేవా దళ్ శిక్షణను ఇవ్వడం జరుగుతుందని కేవలం కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, విద్యార్థులు, యువజన నాయకులే కాకుండా, ప్రజల యొక్క ప్రజల ఉద్యమం లాగా తీసుకుపోయి ప్రజలకు, కులానికి, మతానికి వ్యతిరేకంగా ఉన్మాదాలకు వ్యతిరేకంగా రాజ్యాంగానికి పటిష్టం చేసి కాపాడేందుకు ఈ జన సేవాదళ్ నడుస్తుందని ఈశ్వరయ్య అన్నారు. ఈ జనసేవా దళ్ శిక్షణను విజయవంతం చేయడానికి అన్ని విధాల సహకరించినటువంటి మంగళగిరి నియోజకవర్గ సమితికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఆయన తెలిపారు. జనసేవా దళ్ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులకు ఇన్ స్ట్రక్టర్లుగా నార్ల వెంకటేశ్వరరావు, నూతలపాటి వెంకటేశ్వరరావు, పి ఎల్ వెంకటేశ్వరరావు, హేమ శంకర్, సింగరాయకొండ, మురళీల వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాలజ కుమార్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, నియోజకవర్గ సహాయ కార్యదర్శులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కంచర్ల కాశయ్య, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, సిపిఐ 17వ వార్డు శాఖ కార్యదర్శి గండికోట దుర్గారావు, ఉయ్యాల సత్యనారాయణ,బాపనపల్లి వెంకటేశ్వరరావు, పొదిలి మరియదాసు, తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా మేడే కార్యక్రమాన్ని నిర్వహించాలి

**-సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు**

**మంగళగిరి,మేజర్ న్యూస్ :** మంగళగిరి పట్టణంలో మే ఒకటో తేదీన జరిగే మేడే కార్యక్రమాన్ని వాడవాడలా నిర్వహించాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు అన్నారు. సిపిఎం పట్టణ కమిటీ సమావేశం సిపిఎం జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య అధ్యక్షతన శుక్రవారం రాత్రి మంగళగిరి సిపిఎం కార్యాలయంలో జరిగింది. రామారావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఎన్నో సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను హరించే విధంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వ విధానాలు ఉన్నాయని విమర్శించారు. కార్మికులు ఐక్యంగా ఉండి మోడీ విధానాలను తృప్తి కొట్టాలని పిలుపునిచ్చారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. మంగళగిరిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. సిపిఎం పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్ మాట్లాడుతూ వేసవి



కాలంలో పట్టణంలో తాగునీటి ఎద్దడి లేకుండా పట్టణ ప్రజలకు తాగునీరు కార్పొరేషన్ అందించాలని అన్నారు. తాగునీరు అందని ప్రాంతాలలో అధికారులు ట్యాంకర్ల ద్వారా తాగునీరు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, పి బాలకృష్ణ, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలాజీ, పట్టణ కమిటీ సభ్యులు ఎం నాగేశ్వరావు, టి శ్రీరాములు, జే బ్రాహ్మణి, కే శ్రీనివాసరావు, ఎం చంద్రారావు తదితరులు పాల్గొన్నారు.

# 12వ రోజుకు చేరిన క్లాప్ ఆటో డ్రైవర్ల సమ్మె

**మంగళగిరి,మేజర్ న్యూస్ :** మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ క్లాప్ ఆటో డైవర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ఎదుట జరుగుతున్న సమ్మె శుక్రవారం నాటికి పన్నెండవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు డి శివ మాట్లాడుతూ అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. నెలకు రూ.12,500 రూపాయలు తక్కువ వేతనంతో పనిచేస్తున్నారని, రూ.24 వేల ఐదువందల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. 16 నెలలుగా ఈఎస్ఐ, వంటి సౌకర్యాలు అమలు చేయడం లేదని విమర్శించారు. ఐడి కార్డులు ఇవ్వడం లేదని అన్నారు. ఆప్కాస్ లో



చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మె 12 రోజులుగా జరుగుతున్నప్పటికీ అధికార యంత్రాంగం పట్టించుకోవడంలేదని విమర్శించారు. అధికార యంత్రాంగం, కాంట్రాక్టర్ స్పందించడం లేదని విమర్శించారు. ఇదేవిధంగా సమ్మె కొనసాగితే పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లాప్ ఆటో డ్రైవర్ల యూనియన్ కార్యదర్శి ఎం రవి, యూనియన్ నాయకులు ఎం.యోహన్, జె శ్రీకాంత్, ఆర్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘర్షణపై పెదనందిపాడు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

**గుంటూరు, మేజర్ న్యూస్ :** పెదనందిపాడు మండలం పమిడివారిపాలెం గ్రామానికి చెందిన కొమరవెల్లి రాజశేఖర్ తండ్రి వెంకటేశ్వర్లు %ాజ%/ మాదిగ శ్రీనివాస కాలనీకి చెందిన అతను హైదరాబాదు నందు కార్ డ్రైవింగ్ చేసుకుని జీవిస్తున్నట్లు అతనికి ఇద్దరు అబ్బాయిలు సంతానం కలిగినట్లు సుమారు ఒక నెల క్రితం నుండి తన వ్యక్తిగత పనులు నిమిత్తం అతని స్వగ్రామమైన పమిడి వారి పాలెం గ్రామంకు వచ్చినట్లు ది 16. 4.2025 తేదీన సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో రాజశేఖర్ కాకుమను వెళ్లి వారి ఇంటికి వస్తుండగా వారింటికి కొంచెం దూరం ముందు సిమెంట్ రోడ్డు పైన ఎడ్లూరు వేణుబాబు వాళ్ళ ట్రాక్టర్ ను అడ్డంగా పెట్టినాడని అంతట రాజశేఖర్ బైక్ పైన వెళ్ళటానికి అడ్డుగా ఉందని కొద్దిగా పక్కన పెట్టండి అన్నందుకు వేణుబాబు ట్రాక్టర్ ను తీయను అని గొడవ పడినట్లు అంతట చుట్టుపక్కల వారు వచ్చి ఇద్దరిని పంపించినట్లు అంతట రాజశేఖర్ ఇంటికి వెళ్లి గోడ్ల సావిడిలో దూడకు మేత వేస్తుండగా రాత్రి సుమారు 8 గంటల సమయంలో వేణుబాబు అతను కొడుకు వెంకటేశ్వర్లు, పుసులూరు ప్రభుదాసు, కొమరవల్లి బాబురావు, కొమరవల్లి మల్లికార్జునరావు, కొమరవెల్లి రమణ, వేణుబాబు భార్య మానసలు వచ్చి పైన కలబడి కొట్టినారని అంతలో ప్రభుదాసు రాజశేఖర్ ను పట్టుకొనగా వేణుబాబు కర్ర తీసుకొని రాజశేఖర్ తల పైన కొట్టగా రక్తగాయము అయినదని అంతట రాజశేఖర్ కింద పడిపోగా అందరూ కలిసి కాళ్లతో చేతులతో కొట్టినారని అంతట రాజశేఖర్ బాబాయ్ దావీదు యశ్వంత్ అడ్డు రాగా వారిని కూడా కాళ్లతో చేతులతో కొట్టినారని అంతట చుట్టుపక్కల వారు వచ్చి విడిపించినారని పెదనందిపాడు పోలీస్ స్టేషన్లో కేసు పెట్టగా పెదనందిపాడు ఎస్ఐ మధు పవన్, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గకృష్ణ వేణి పాలేటి కేసులో దాచేపల్లి సిఐ భాస్కర్‌కు మెమో

**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** గురజాల కోర్టు న్యాయమూర్తితో సోషల్ మీడియా యాక్టివిస్ట్ పాలేటి కృష్ణవేణి ఆవేదన. దాచేపల్లి సీఐ పొన్నూరు భాస్కర్ నన్ను ఇబ్బంది పెట్టారు. నిన్న సాయంత్రం హైదరాబాదులో 05:10 నిమిషాలకు నన్ను అదుపులోకి తీసుకున్నారు అక్కడి నుంచి దాచేపల్లి పోలీస్ స్టేషన్ తీసుకువచ్చారు. రాత్రి తినడానికి నాకు ఆహారం కూడా ఏమి పెట్టలేదు మూడున్నరకి కొంత ఆహారం పెట్టారు. మేము చెప్పినట్టు వినకపోతే సిఐ భాస్కర్ కేసులు పెడతామని బెదిరించారు. నా భర్త రాజ్ కుమార్ పైన గంజాయి కేసు పెడతామని బెదిరించారు నీ వల్ల



దేశానికి ఏంటి ఉపయోగం అని సిఐ భాస్కర్ నన్ను వేధించాడు. నీకు ఎవరైనా డబ్బులు ఇస్తున్నారా అని టార్చర్ చేశారు. ఈ పోస్టులు వెనక పార్టీ నాయకులు ఎవరెవరు ఉన్నారో చెప్పమని ఇబ్బంది పెట్టారు పార్టీ నాయకుల పేర్లు చెప్పమని బలవంతం చేశారు. దీని వెనుక ఎవరూ లేరని న్యాయమూర్తి చెప్పిన కృష్ణవేణి పోలీసులు పైన కంప్లైంట్ ఇస్తావా అని అడిగిన న్యాయమూర్తి ఇస్తానని చెప్పిన కృష్ణా వేణి. స్టేట్మెంట్ రికార్డ్ చేయాలని న్యాయమూర్తిని కోరిన కృష్ణవేణి తరఫున న్యాయవాది. కృష్ణవేణి నుంచి స్టేట్మెంట్ రికార్డ్ చేసుకున్న న్యాయమూర్తి వాదన సందర్భంగా దాచేపల్లి స్టేషన్ గేట్లకు బేడిలతో తాళాలు వేసిన విజువల్స్ న్యాయమూర్తికి చూపించిన న్యాయవాది. దాచేపల్లి సిఐ పొన్నూరు భాస్కర్ కు మెమో జారీ చేసిన కోర్ట్.

# నేషనల్ హైవేలుగా రెండు రహదారుల విస్తరణకు గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

రోడ్లను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గుంటూరు నుంచి బాపట్ల, గుంటూరు నుంచి నాగులుప్పలపాడు వరకు రోడ్లను విస్తరించనున్నారు. ఈ రెండు రోడ్లు విస్తరిస్తే సముద్ర తీర ప్రాంతానికి వెళ్లేందుకు కీలకంగా మారతాయంటున్నారు. అలాగే ఈ రెండు రూట్లలో వాహనాల రద్దీని తగ్గించడానికి, ప్రయాణాన్ని సులభతరంగా ఉంటుందంటున్నారు. ఈ మేరకు రోడ్ల విస్తరణకు సంబంధించి సర్వే కూడా చేస్తున్నారు. గుంటూరు నుంచి బాపట్ల వరకు ఉన్న 51.24 కిలోమీటర్ల రోడ్డులో వాహనాల రద్దీ బాగా పెరిగింది. బాపట్ల జిల్లా కేంద్రం కావడంతో పాటుగా ఆ సమీపంలోనే సూర్యలంక బీచ్‌కు పర్యాటకుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. ఈ రోడ్డు నేషనల్ హైవే 216కు అనుసంధానంగా ఉంది. ఇటు గుంటూరు-పర్చూరు రోడ్డు విషయానికి వస్తే.. ఇది 84 కిలోమీటర్లు ఉంది. బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు.. చెన్నై వెళ్లేవారికి ఉపయోగంగా ఉంది. ఈ రోడ్డును పాత మద్రాసు రోడ్డు అని కూడా పిలుస్తుంటారు. ఈ రోడ్డును విస్తరించాలని ఎన్నో ఏళ్లుగా ప్రతిపాదనలు ఉన్నాయి. ఈ రోడ్డు గుంటూరు నుంచి మొదలై ప్రత్తిపాడు, పెదనందిపాడు, పర్చూరు, ఇంకొల్లు మీదుగా నాగులుప్పలపాడు దగ్గర ఒంగోలు-దిగమర్రు నేషనల్ హైవేలో కలుస్తుంది. ఇక పర్చూరు వై జంక్షన్ దగ్గర కొత్తగా నిర్మిస్తున్న వాడరేవు-నకరికల్లు జాతీయ రహదారిని కూడా కనెక్ట్ ఉంది. ఈ రెండు రోడ్లను నాలుగు వరుసలుగా విస్తరించేందుకు రాష్ట్ర రహదారుల అభివృద్ధి సంస్థ ఒక ప్రైవేటు సంస్థతో సర్వే చేయిస్తోంది. రోడ్డుపై రోజుకు ఎన్ని వాహనాలు వెళ్తున్నాయి?.. రోడ్డును ఎంత వెడల్పు చేయాలి? రోడ్డు మధ్యలో డివైడర్‌తో నాలుగు లైన్లుగా విస్తరించడానికి ఎంత ఖర్చు అవుతుంది? అనే అంశాలపై సర్వేలో తెలుసుకునే ప్రయత్నంలో ఉన్నారు. సర్వే రిపోర్టు వచ్చిన తర్వాత ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మించాలా, వేరే మార్గం ఎంచుకోవాలన్నది ప్రభుత్వం నిర్ణయిస్తుందంటున్నారు ఆర్అండ్‌బీ అధికారులు. ఈ రెండు ప్రధాన రహదారుల్లో రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతోంది.. అలాగే రోడ్లు ఇరుకుగా ఉండటంతో ఇటీవల ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రయాణ సమయం, ఇతర ఖర్చు కూడా పెరుగుతోంది. అంతేకాదు తీర ప్రాంతం నుంచి ఆక్వా, వ్యవసాయ ఉత్పత్తులను రవాణా చేయడానికి ఈ రోడ్లు చాలా కీలకం కావడంతో కే ప్రభుత్వం వీటిని విస్తరించాలని చూస్తోంది. అలాగే ఈ రెండు రోడ్లను జాతీయ రహదారులుగా గుర్తించాలని ఆర్అండ్‌బీ ఇంజినీర్లు జాతీయ రహదారుల సంస్థకు ప్రతిపాదనలు పంపారు. ఈ రోడ్ల ప్రాముఖ్యతను, వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి చేయాలని కోరారు. కేంద్రం ప్రతి ఏటా కొన్ని రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా గుర్తిస్తుంది.. అందుకే ఈ రెండు రోడ్లను కూడా ఎంపిక చేయాలని కోరారు. జాతీయ రహదారులుగా ఎంపికైతే రోడ్డు విస్తరణ, అభివృద్ధి, నిర్వహణ మొత్తం జాతీయ రహదారుల సంస్థ చూసుకుంటుంది అంటున్నారు. ఒకవైపు పీపీపీ విధానంలో నాలుగు వరుసలుగా అభివృద్ధి చేయడానికి సర్వే చేస్తూనే.. మరోవైపు కేంద్ర ప్రభుత్వం ఎందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## ప్రధాని పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)


బ్యారీకేడ్ పనులపై సూచనలు జారీ చేశారు. రాష్ట్ర సచివాలయానికి ఎదురుగా ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ పనులు పరిశీలించి నిబంధనల మేరకు నిర్మాణ పనులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ప్రధాని పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను వేగవంతంగా చేయాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్.ఈ శ్రీనివాస మూర్తి, ఎక్జి క్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, గుంటూరు పశ్చిమ తహశీల్దార్ వెంకటేశ్వర్లు, గ్రౌండ్ వాటర్ డిప్యూటీ డైరక్టర్ వందనం, సీఆర్డీఏ, రెవెన్యూ, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## త్వరలో అమరావతిలో ఐదు భారీ టవర్లు నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

రూ.1,664 కోట్లతో సీఆర్డీఏ టెండర్లను ఆహ్వానించింది. అలాగే హెచ్‌వోడీ కార్యాలయం టవర్ నిర్మాణం కోసం రూ. 1,126 కోట్లతో మరో టెండరును పిలిచింది. మొత్తం 5 టవర్లకు రూ. 4,668 కోట్లు అంచనా వ్యయంగా నిర్ణయించారు. మే ఒకటో తేదీన ఈ టెక్నికల్ బిడ్లను సీఆర్‌డీఏ అధికారులు తెరవనున్నారు. హెచ్‌వోడీలకు సంబంధించిన టవర్‌లో మొత్తం 45 అంతస్థులు ఉండనున్నాయి. సచివాలయంలోని మిగతా నాలుగు టవర్లను 40 ఫ్లోర్లతో నిర్మించనున్నారు. ఈ టవర్లన్నీ కూడా డయాగ్రిడ్ స్ట్రక్చర్‌తో నిర్మించనున్నారు. అమరావతి రాజధాని నిర్మాణంలో సచివాలయ టవర్ల నిర్మాణం అత్యంత కీలకం కానుంది. మరోవైపు ఈ టవర్ల నిర్మాణాన్ని రెండున్నర నుంచి మూడేళ్లలో పూర్తి చేయాలని సీఆర్‌డీఏ స్పష్టం చేసింది. మరోవైపు అమరావతి నిర్మాణం కోసం రుణం ఇచ్చేందుకు ఇప్పటికే ప్రపంచ బ్యాంకు, ఏడీబీ, హడ్కో ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. అలాగే జర్మనీకి సంబంధించిన కేఎఫ్‌డబ్ల్యూ బ్యాంక్ కూడా రుణం ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. అలాగే ఈ రుణాల నుంచి కేంద్రం ఇటీవల 4200 కోట్ల వరకూ విడుదల చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు మే నెల రెండో తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమరావతి పర్యటనకు రానున్నారు. ఇందుకోసం భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. సచివాలయం వెనుకవైపున మోదీ సభ కోసం విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రధాని సభలో అమరావతి త్రీడీ నమూనాను ప్రదర్శించేందుకు ఏపీ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

## ఆర్కేంజల్స్ వృద్ధుల ఆశ్రమంలో ఘనంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి జన్మదిన వేడుకలు



రెంటచింతల, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన రెంటచింతలలోని ఆర్కేంజల్స్ వృద్ధుల ఆశ్రమంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి జన్మదిన వేడుకలను చావల చిన్ని యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వృద్ధులకు పండ్లు, అల్పాహారం అందించారు. చావల చిన్ని యాదవ్ మాట్లాడుతూ ప్రియతమ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి జన్మదిన సందర్భంగా వృద్ధులకు పండ్లు, అల్పాహారం అందించడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు.బడుగు, బలహీన వర్గాల ఆశాకెరటం, పేద కుటుంబానికి పెద్ద దిక్కు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో వందల కోట్లతో రెంటచింతల మండలం అభివృద్ధి చెందుతుందని చావల చిన్ని యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదిత ుులు పాల్గొన్నారు.

## పేరేచర్ల జంక్షన్లో మద్యం బాబుల వీరంగం

**-భయభ్రాంతులకు గురవుతున్న మహిళలు**

**- మద్యం బాబుల ఆగడాలు పోలీసులు వారు ఆపేనా**

**మేడికొండూరు, మేజర్ న్యూస్:**

పేరేచర్ల జంక్షన్లో మద్యం బాబులు వీరంగం సృష్టిస్తున్నారు.ఒక సమయం సందర్భం లేకుండాపట్టపగలే రహదారి పక్కనే మద్యం సేవించి మహిళలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. మండల పరిధిలోని పేరేచర్ల జంక్షన్ కావడంతో ప్రజలు ఇక్కడ బస్సులు ఎక్కుతూ, దిగుతూ ఉంటారు. అంతేకాకుండా చుట్టు పక్కల ప్రాంతాల గ్రామాల నుంచి వచ్చేవారు నిత్యం వందలాది మంది ఇక్కడకు నిత్యావసరాలు నిమిత్తం వస్తుంటారు. దీంతో పేరేచర్ల జంక్షన్ ఎప్పుడు రద్దీగా ఉంటుంది.గత కొన్ని రోజులుగా జంక్షన్లో మద్యం బాబుల ఆగడాలతో ప్రజలు విసుగు చెందుతున్నారు. మహిళలు ఉన్న మద్యం తాగుతూ వీరంగం సృష్టిస్తున్నారు. ప్రధాన రహదారి పక్కనే మద్యం తాగుతూ హల్చల్ చేస్తున్నారు. అదేమని ప్రశ్నిస్తే వారిని లెక్కచేయకుండా దుర్భాషలాడుతూ వారిపై దౌర్జన్యానికి దిగుతున్నారు దీంతో ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారు. పేరేచర్ల జంక్షన్ సత్తెనపల్లి రోడ్డు లోని రహదారి పక్కనే ఉన్న సోడా బండ్ల వద్ద మద్యం కలుపుకొని తాగుతూ అదేమని సామాన్య ప్రజలు అడిగితే వారిపై దౌర్జన్యానికి దిగుతున్నారు. ప్రధాన రహదారి పక్కనే కుర్చీలపై బైఠాయించి మద్యం సేవిస్తున్నారు.పీకల దాకా తాగి వారు చేస్తున్న వికృత చేష్టలు ప్రజలను నానా ఇబ్బందులు కలగజేస్తున్నారు. ఇప్పటికైనా పోలీసు వారు స్పందించి మందుబాబుల ఆగడాలపై చర్యలు తీసుకోవాలని పేరేచర్ల గ్రామ వాసులు కోరుతున్నారు. అదేవిధంగా రహదారి పక్కన ఉన్న తోపుడుబండ్లను తొలగించి ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా చూడాలని వారు కోరుతున్నారు.దౌర్జన్యానికి తెగబడుతున్న పట్టించుకోని పోలీస్ అధికారులు పేరేచర్ల జంక్షన్లో మందుబాబుల విరంగం చిరు వ్యాపారాలపై దౌర్జన్యానికి తెగబడుతున్నారు.ఈనెల 11వ తేదీన పేరేచర్ల జంక్షన్లో స్థానికంగా ఉండే ఒక హోటల్ పై మందుబాబులు తెగ బడ్డారు. అల్పాహారం సేవించి డబ్బులు ఇవ్వమని అడిగితే వ్యాపారిపై దౌర్జన్యానికి పాల్పడ్డారు. దీనిపై హోటల్ యజమాని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేశారు. అయితే ఫిర్యాదు దారుడు ఇచ్చిన దానిపై ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని వారు వాపోతున్నారు. మందుబాబులు చేస్తున్న వీరంగాలపై పోలీసులు తగిన చర్యలు తీసుకుని ప్రజలను కాపాడాలని వారు కోరుతున్నారు.

## రెండవసారి భూ సమీకరణను అడ్డుకుంటాం..

- **ఎకరానికి కోటి రూపాయలు, 1250 గజాలు రైతులకు ఇస్తే ఒప్పుకుంటాం..**
- **ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు**



**గుంటూరు సిటీ, మేజర్ న్యూస్ :**

రైతులను మోసం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరో కుట్రపూరితమైన ఆలోచనలతో భూసమీకరణ చట్టాన్ని తీసుకు రాబోతోందని, ఎట్టి పరిస్థితులను ఈ చట్టాన్ని అమలులోకి రానివ్వబోమని ఆంధ్రరాష్ట్ర సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 11 సంవత్సరాల క్రితమే 33 వేల ఎకరాలు భూ సమీ కరణ పేరిట రాజధాని నిర్మాణం కోసం భూములు అడిగితే రాష్ట్ర ప్రజలు మన రాష్ట్రం కోసమే కదా మన రాజధాని కోసమే కదా అంటూ నమ్మి భూములు ఇచ్చిన రైతులు నేడు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 11 సంవత్సరాల గడిచి పోయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు అభివృద్ధి చేయలేకపోయిందని ఆరోపించారు. మళ్లీ 40 వేల ఎకరాలు భూములు కావాలని భూసమీకరణ పేరుతో ముందుకొస్తున్నారని ఎట్టి పరిస్థితిలో ఈ భూమి ఇచ్చేది లేదని తేల్చి చెప్పారు. అవసరమైతే రైతాంగం కోసం తమ పార్టీ తరపున ఆందోళన కార్యక్రమాలు, నిరసన దీక్షలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నాడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ డెల్టా ప్రాంతానికి చెందిన వారని ఆయన హయంలో రాష్ట్రమంతా సుభిక్షంగా ఉందన్నారు. ప్రస్తుతం పరిపాలిస్తున్న వారు కరువు ప్రాంతమైన రాయలసీమకు చెందినవారని, వారి పరిపాలనలో రాష్ట్రం కూడా కరువు ప్రాంతంగా మారిపోబోతుందని దుయ్యబట్టారు.

అభివృద్ధి పేరిట మాయ మాటలు చెబితే మళ్ళీ మళ్ళీ మోసపోవడానికి రైతులు సిద్ధంగా లేరని ఈ విషయాన్ని గమనంలో తీసుకొని ముందుగా రాజధానిని, రైతుల ప్లాట్లను అభివృద్ధి చేసి చూపించాలని డిమాండ్ చేశారు. అలా కాని పక్షంలో ఒక్కొక్క రైతుకు ఎకరానికి కోటి రూపాయలు చొప్పున ఎక్స్ గ్రేసీయోగా ప్రకటించాలని, గతంలో భూసమీ కరణ చట్టంలో పొందుపరిచిన విధంగా 1250 గజాల స్థలం కూడా ఇచ్చి రైతుల వద్ద నుండి భూములు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించారు. రైతుల డిమాండ్ల కోసం ఎంతవరకైనా పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు వెల్లడించారు.

## లోటస్ ఇన్ ఫ్రా వ్యాపారంలో మరింతగా అభివృద్ధి సాధించాలి

**రతన్ టాటా విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు**

**లోటస్ ఇన్ ఫ్రా వెంచర్ లో రతన్ టాటా విగ్రహం ఏర్పాటు**



**గుంటూరు సిటీ, మేజర్ న్యూస్ :**

లోటస్ ఇన్ ఫ్రా లో రతన్ టాటా విగ్రహావిష్కరణకు రావటం నా అదృష్టమని, రతన్ టాటాల జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ కష్టపడి ఎదిగి మంచి ఉన్నత స్థాయికి వెళ్లాలని ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు ఆకాంక్షించారు. గుంటూరు సమీపంలోని లామ్ నందు లోటస్ ఇన్ ఫ్రా వెంచర్ లో రతన్ టాటా విగ్రహావిష్కరణ ఉండి ఎమ్మెల్యే, రఘురామ కృష్ణంరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని రతన్ టాటా విగ్రహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రతన్ టాటా వంటి మహనీయులను గుర్తు పెట్టుకుని స్మరించుకోవడం హర్షనీయమన్నారు. ఆయన విగ్రహం ఏర్పాటు చేయాలనే తలంపునకు వచ్చిన లోటస్ ఇన్ ఫ్రా భవిష్యత్తులో రతన్ టాటా వలే నీతి నిజాయితీతో కూడిన వ్యాపార కార్యకలాపాలు నిర్వహించి ఆయన పేరుతో కొత్త చరిత్రను సృష్టించాలని వారు కోరారు. ఇండికా కార్ల తయారీలో వచ్చే నష్టాల నుండి బయట పడేందుకు అమెరికాలో ఫోర్డ్ కంపెనీ వద్దకు వెళ్లిన రతన్ టాటా ను అవమానించారని, చివరకు అదే ఫోర్డ్ కంపెనీ వారు రతన్ టాటా కోసం ఇండియా వచ్చి నష్టాలలో ఉన్నఫోర్డ్ కంపెనీని కొనుగోలు చేయాలని వేడుకున్న సంఘటనను ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. రతన్ టాటా ను ఆదర్శంగా తీసుకుని ఏర్పాటైన ఈ లోటస్ ఇన్ ఫ్రా కంపెనీ టాటా కంపెనీల వలే అత్యంత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. అనంతరం లోటస్ ఇన్ ఫ్రా మంచి క్వాలిటీ తో ఇళ్లను నిర్మించి అమ్మకాలు చేపట్టాలని వారు సూచించారు. ప్రజలకు అందుబాటు ధరల్లోనే ప్లాట్లు ఉంచారని ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. లోటస్ ఇన్ ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ రాంబాబు మాట్లాడుతూ రతన్ టాటా విగ్రహం పెట్టుకోవడం మేము బాధ్యతగా భావిస్తున్నామన్నారు. గుండుసూది నుంచి గడ్డపార వరకు అనేక కంపెనీలను స్థాపించి వాటిని అభివృద్ధి పథంలో ముందు నడిపించిన రతన్ టాటా తమకెంతో ఆదర్శప్రాయుడు అన్నారు. టాటా ప్రొడక్ట్స్ ఎంతో క్వాలిటీతో కూడుకుని ఉంటాయని అదే రతన్ టాటా గొప్పతనమని తెలిపారు. భారతదేశంలో టాటా పేరు అంటే తెలియని వారు ఉండరన్నారు. అలాగే లోటస్ ఇన్ ఫ్రా లో పిల్లలు ఆడుకోవడానికి పార్కు, దేవాలయం, విశాలమైన గ్రౌండ్ ఉంటాయని తెలిపారు. మరో ముఖ్య అతిథి కొడాలి రమ్య మాట్లాడుతూ త్రిబుల్ ఆర్ గా పేరుగాంచిన రఘురామకృష్ణం రాజు గుంటూరులోని తమ కంపెనీలో ఏర్పాటుచేసిన రతన్ టాటా విగ్రహ ఆవిష్కరణకు విచ్చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో తన వంతుగా పాలు పంచుకోవటం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. లోటస్ ఇన్ ఫ్రా చాలా మంచి ప్రాజెక్టు అని ఈ ప్రాజెక్టును ఆదరించి అక్కున

## వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా శుక్రవారం భారీ ర్యాలీ

నకరికల్లు, మేజర్ న్యూస్

నకరికల్లు మండల ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా శుక్రవారం మధ్యాహ్నం నమాజ్ అయిన తర్వాత మండలంలో నుండి భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా శాంతి ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో నకరికల్లు మండలం నుండి అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని విజయవంతం చేశారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలలో వక్ఫ్ బోర్డు ఒకటని ఇలాంటి బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చి ముస్లింలను అనగా తొక్కాలని ఉద్దేశంతో ఇలాంటి చట్టాలు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు రానున్న రోజుల్లో ఓటుతో బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని వారు అన్నారు భారతదేశంలో అందరూ ఐక్యమంగా ఉంటున్నారని అలాంటి వారి మధ్య రాజకీయ స్వలాభం కోసం కులమతాలు రెచ్చగొట్టే విధంగా ఇలాంటి సంఘటనలు చేయటం చాలా దారుణమని వక్తలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ముస్లిం చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు షేక్ నాగూర్. ప్రముఖ అడ్వకేట్ అబ్దుల్ రజాక్. షేక్ సలీం. బీజాపూర్ జాను. డాక్టర్ బుడే. కరాల పార్టీ వలి. వినుకొండ సుభాని. షేక్ జానీ భాష. షేక్ మున్ ఆఫ్. నకరికల్లు మండలం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# క్రైస్తవుల సమాధుల తోటకు నాలుగు వైపుల స్థలాలను కేటాయించాలి

- పాస్టర్ ప్రవీణ్ హత్య విషయంలో హైకోర్టు పర్యవేక్షణలో సిబిఐ దర్యాప్తు జరపాలి.
- సామాజికవేత డాక్టర్ గోళ్ళమూడి రాజా సుందరబాబు.




**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్:**
గుంటూరు నగరంలో గత 25 సంవత్సరాలుగా క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమాధుల తోట స్థల కేటాయింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని వెంటనే గుంటూరు నగరంలో నాలుగు వైపుల నాలుగు సమాధుల తోటలను ఏర్పాటు చేసి క్రైస్తవ సమాజానికి తోడ్పాటు అందించాలని సామాజికవేత్త డాక్టర్ గోళ్ళమూడి రాజా సుందర బాబు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా ఆనందపేటలోని సమాధుల తోటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా గుంటూరు నగరంలో క్రైస్తవ సమాధులలో ఒక్కొక్క సమాధిలో మూడు నుండి నాలుగు మృతదేహాలను పాతి పెట్టడం జరుగుతుందని గత 25 సంవత్సరాలుగా క్రైస్తవులు సమాధుల కేటాయింపులు కోరుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవటం లేనిది అన్నారు. గుంటూరు నగరంలో క్రైస్తవులు సమాధుల విషయంలో గత కొన్ని సంవత్సరాలుగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దీనిపై గత ప్రభుత్వాలు కూడా అనేక కమిటీలు వేసి కాలయాపన చేయడం జరిగిందని నూతన కూటమి ప్రభుత్వంలో నైనా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించి గుంటూరు నగరంలో క్రైస్తవులకు సమాధుల తోట సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అదేవిధంగా మార్చి 25 న రాజమండ్రి సమీపంలో అంతర్జాతీయ సువార్తికులు పాస్టర్ పగడాల ప్రవీణ్ మరణం విషయంలో హైకోర్టు జడ్జి పరివేక్షణలో సిబిఐ సీనియర్ అధికారులచే విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వానికి క్రైస్తవ కార్యాచరణ కమిటీ నాయకుల తరుపున విజ్ఞప్తి చేశారు. ఏప్రిల్ 4వ తారీఖున రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఐదు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించి ప్రధానంగా పగడాల ప్రవీణ్ విషయంలో హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని గొంతు విప్పిన క్రైస్తవ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం క్రైస్తవుల గొంతు నొక్కటమే అని అన్నారు. అదేవిధంగా శనివారం ఉదయం 6 గంటలకు గుంటూరు వెస్ట్ పారిస్ చర్చి నుండి ఏసుకోసం పరుగు ప్రత్యేక ర్యాలీ నిర్వహిస్తున్నట్లు డాక్టర్ రాజా సుందర బాబు తెలిపారు. క్రైస్తవ విశ్వాసులు ప్రజలు ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ హక్కుల పరిరక్షణ సమితి నాయకులు, మద్దు ప్రేమ జ్యోతి బాబు, దార్ల అర్జున్ కుమార్, కే రమేష్, క్రైస్తవ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లి ఆర్ సి ఎం చర్చిలో రక్తదాన శిబిరం




**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** గుడ్ ఫ్రైడే సందర్భంగా పట్టణంలోని ఆర్.సి.ఎం చర్చి ఫాదర్ రెవ.ఎన్ రాజేష్ ఆధ్వర్యంలో శుక్రవారం రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు యువత, చర్చి సభ్యులు శిబిరంలో పాల్గొని రక్తాన్ని దానం చేశారు. రక్తం దానం చేసిన వారిని చర్చి ఫాదర్ అభినందించారు. కార్యక్రమంలో హెూలీ ఫ్యామిలీ స్కూల్ హెచ్ఎం సిస్టర్ విజయ రాణి, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ జగన్మోహన్ రెడ్డి, సభ్యులు పుట్టి సాంబశివరావు, యూనియన్ బ్యాంక్ మేనేజర్ శంకర్ నాయక్, హెచ్ఎం సుందర్రాజు, చిన్నపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జీసస్ త్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే

### - రెవరెండ్ ఫాదర్ పూదోట నవీన్ కుమార్




**గుంటూరు, మేజర్ న్యూస్:**
ఏసుప్రభు మన పాపముల కొరకై మనలను, మన పాపముల నుండి రక్షించుటకు బలి అయ్యారని, జీసస్ త్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే అని రెవరెండ్ ఫాదర్ పూదోట నవీన్ కుమార్ అన్నారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా మండల పరిధిలోని నంబూరు ఆర్.సి.యం నగర్ యేసు తిరు హృదయ దేవాలయం ఆధ్వర్యంలో సిలువ మార్గం కార్యక్రమం నిర్వహించారు. సిలువ ఆరాధన సాంగ్యం అనంతరం ప్రేమ విందు ఏర్పాటు చేశారు. సిలువ మార్గంలో యేసు ప్రభువు 14 స్థలాల్లో చెప్పిన మాటలు దృశ్య రూపంలో గ్రామ ప్రజలను ఆటట్టుకున్నది. సుమారు 1000 మంది విశ్వాసులు హాజరయ్యారు. అనంతరం బలి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ నవీన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్క గ్రామస్తులకు ఆర్సిఎం చర్చి తరఫున ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఫాదర్ కోడూరు వినోద్ కుమార్ ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో చర్చి కన్వీనర్ డాక్టర్ కూచిపూడి మోహన్ రావు, విశ్వాసులు, సభ్యులు,సంఘ పెద్దలు, యూత్ సభ్యులు,నంబూరు కోటేశ్వరరావు, ప్రాతూరు వినాయక,నంబూరు రాంబాబు,కోడూరు కనకరాజు, వల్లభాపురం హృదయ రాజు, నంబూరు జాజ్, నంబూరు మత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యమత్యంతో దేనినైనా సాధించవచ్చు

### - నూర్ భాషా సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్ఐసి వలి



**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్:**
ఐక్యమత్యంతో దేనినైనా సాధించవచ్చని నూర్ భాషా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అధ్యక్షుడు ఎల్ఐసి వలి పేర్కొన్నారు.రాష్ట్ర ముస్లిం నూరు బాషా సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశంలో నూతన కమిటీని రాజకీయ పార్టీలకు అతీతంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని నలుమూలల నుండి,ఆయా జిల్లాల నుండి ముస్లిం నూర్ భాషా సోదర,సోదరీమణులు అందరూ పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా ఎల్ఐసి వలి ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా ఎల్ఐసి వలి (లెమల్లె) మాట్లాడుతూ ముస్లిం నూర్బాషీయుల ఐక్యతే మన బలం..అందరం కలిసికట్టుగా పార్టీలకు అతీతంగా ఉంటే మనం సాధించలేనిది ఏమీ లేదన్నారు. అలాగే చట్ట సభల్లోకి కూడా మనం వెళ్లడానికి అవకాశం ఉంటుందన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే జిల్లా అంతట తిరిగి నూర్ భాషీయులను చైతన్య వంతులను చేస్తానన్నారు. రాష్ట్రంలో 25 లక్షల మంది ముస్లిం నూర్బాషీయులు ఉన్నారాని కానీ ప్రభుత్వ లెక్కల గణాంకాల ప్రకారం చాలా తక్కువ గా చూపిస్తున్నారన్నారు. ఇటీవల జరిగిన (2024) అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి తరుపున తను చేసిన ప్రచార కార్యక్రమంలో మన ప్రభుత్వం రాగానే మనకు కుల గణన చేపడతామని పల్నాడు జిల్లా నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు మనకు వాగ్దానం చేసి ఉన్నారన్నారు. కావున కూటమి ప్రభుత్వం సత్వరమే కుల గణన చేపట్టాలనీ కోరారు.

## అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - కె శ్రీనివాసరావు ఫైర్ ఆఫీసర్



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :**
వేసవికాలం ఎండ తీవ్రత కారణంగా అనుకోని సంఘటనలతో అగ్ని ప్రమాదాలు సంభవిస్తాయని అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక కేంద్రం అధికారి కె శ్రీనివాసరావు తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకొని 5వ రోజు శ్రీ వెంకటేశ్వర హెచ్ పి పెట్రోల్ బంకు, జానపాడు రోడ్డు లోని సూర్య డెకో ప్రొడక్షన్స్ ఇండస్ట్రీస్, హెచ్.పీ గ్యాస్ నందు కరపత్రాలు పంచి అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగాలని, వాటిని నివారించడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పెట్రోల్ నింపేటప్పుడు వాహనం ఇంజన్ ఆఫ్ చేయాలి, మొబైల్ ఫోన్లు, స్టిక్స్ ఉపయోగించకూడదు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు సమీపంలోనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించాలన్నారు. అగ్నిమాపక సిబ్బందిని వెంటనే సంప్రదించాలి, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అందుబాటులో ఉన్న అగ్నిమాపక పరికరాలను( ఫైర్ ఎక్స్టింగిషర్) ఉపయోగించాలి. విద్యుత్ ప్రమాదం జరిగినప్పుడు ప్రమాదాలపై నీరు వాడకూడదు. పొడి ఇసుక లేదా ఇతర ప్రత్యేక రసాయనాలను ఉపయోగించాలి. అగ్ని ప్రమాదాలను ఎలా నివారించాలని దాని గురించి అవగాహన కల్పించుకోవాలన్నారు. అగ్నిప్రమాదాలు జరిగిన సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై పెట్రోల్ బంకు నిర్వాహకులు సిబ్బందితో పాటు ప్రజలకు అవగాహన కల్పించారు.పరిసర ప్రాంతాల్లో ఎవరు పొగ తాగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పేరారెడ్డి, యు రామ వరప్రసాద్, కె చంద్రశేఖర్, అగ్నిమాపక సిబ్బంది పీవీ సుబ్బారావు, శ్రీనివాస్ రెడ్డి, బి వెంకటేశ్వర నాయక్, రామారావు పాల్గొన్నారు.

## నేడు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఈ-వేస్ట్ మేనేజ్మెంట్ పై అవగాహన

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**
స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల 3వ శనివారం నిర్వహించు ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 19వ తేదీ (శనివారం) ఉదయం 9గంటలకు కలెక్టరేట్ నుండి శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరం వరకు ర్యాలీ జరుగుతుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ర్యాలీ అనంతరం 10 గంటలకు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఫోటో ఎగ్జిబిషన్, స్టాల్స్ ప్రదర్శన, ఈ-వేస్ట్ మేనేజ్మెంట్ పై అవగాహన కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రెటరి కె.విజయానంద్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి రామ్, జిల్లా కలెక్టర్ కె.నాగలక్ష్మీ, ఎంఎల్సీలు, ఎంఎల్ఏలు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారన్నారు. నగర ప్రజలు కూడా తమ ఇళ్లల్లో నిరుపయోగంగా ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థా లను శనివారం విజ్ఞాన మందిరంలో ఏర్పాటు చేసే ప్రత్యేక స్టాల్స్ ల్లో అందించి తగిన రశీదు పొందాలని కోరారు.



### సనాతన ధర్మమంటే కాషాయ బట్టలు ధరించి మైక్ లో చెప్పడం కాదు...

# గోమాతలను రక్షించండి : కాసు మహేష్

పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : శుక్రవారం స్థానిక వైసీపీ కార్యాలయంనుండి విడుదలైన మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి వీడియో మీడియాకు విడుదల చేశారు. మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి మాట్లాడుతూ పల్నాడు రైతులు అప్పుల పాలై కుదేలవుతూ కంట కన్నీరు పెడుతున్నారన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలోని గోశాలలోని గోవుల సమస్యను పరిష్కరించడానికి కమిటీ వేసి చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు. గోవులను కూడా హింసిస్తారు. అటువంటివారిని దుష్ట శిక్షణ చేసి శిష్ట రక్షణ చేస్తారు అంటారు. అంత ప్రాముఖ్యత గోవుకు ఉందన్నారు. పవిత్ర తిరుమల పుణ్యక్షేత్రంలోని గోశాలలో గత ఎనిమిది తొమ్మిది నెలలుగా రోజుకు 10 నుంచి 15 దాకా ఆలెక్కన 150 నుండి 170 గోమాతలు చనిపోయినట్లు వైఎస్ఆర్సిపి నాయకులు భూమన కరుణాకర్ రెడ్డి పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి చెప్పడం



జరిగింది. ఈ విషయంపై టీటీడీ పాలకవర్గం కానీ, రాష్ట్ర ప్రభుత్వం కానీ నిజం చేసుకోకుండా వేదాంత ధోరణి మాట్లాడటం సబబు కాదన్నారు. పవిత్రంగా భావించే గోవులకూ రక్షణ లేదన్నారు. కానీ ఇదంతా తప్పుడు ప్రచారమని ముఖ్యమంత్రి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. దేవస్థానం ఈవో, చైర్మన్, శాసనసభ్యుడు గోవులు మరణిస్తున్న విషయంపై పొంతన లేని సమాధానాలు చెప్పున్నారన్నారు. రాష్ట్ర ప్రజలతో పాటు దేశ ప్రజలకు కూడా తిరుమలలో ఏం జరుగుతుందో గమనిస్తున్నారని తెలిపారు. సమస్యను పరిష్కరించాల్సింది పోయి ఎదురు దాడికి దిగటం, బహిరంగ సవాళ్లు చేయటం అవసరమా అని ఆయన ఏద్దేవా చేశారు. సనాతన ధర్మమని ఘోషిస్తున్న పవన్ కళ్యాణ్ సనాతన ధర్మమంటే కాషాయ బట్టలు వేసుకొని మైక్ లో చెప్పటం కాదన్నారు. ధర్మాన్ని నువ్వు రక్షిస్తే అది నిన్ను రక్షిస్తుందన్నారు. మను స్మృతి ప్రకారం ధర్మానికి పది లక్షణాలు ఉన్నాయన్నారు. ఆ పది లక్షణాలు మీ దగ్గర ఉన్నాయా అంటూ నిలదీశారు. తిరుమల తిరుపతి గోవుల విషయం భావోద్వేగాలతో కూడుకున్నది కాబట్టి తక్షణమే చర్యల ద్వారా పరిష్కార మార్గం కనుగొనాలన్నారు. ఈ తొమ్మిది నెలల కాలంలో వైఎస్ఆర్సిపి నాయకులను అరెస్ట చేద్దామా, సోషల్ మీడియా కార్యకర్తల మీద కేసులు పెడదామా, జగన్ ను బూతులు తిడదామా తోనే కాలం సరిపోయిందన్నారు. అసెంబ్లీలో జగన్ జపం తప్ప ప్రజా సమస్యలపై సి తెలుగుదేశం పార్టీ చర్చించింది శూన్యం అన్నారు.

### శావల్యాపురం తహశీల్దార్ సస్పెండ్



శావల్యాపురం, మేజర్ న్యూస్

వినుకొండ నియోజకవర్గం శావల్యాపురం గ్రామంలో విధులు నిర్వహిస్తున్న మండల ఎమ్మార్వో విధుల్లో నిర్లక్ష్యం, పలు ఆరోపణల నేపథ్యంలో శావల్యాపురం తహశీల్దార్ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. తహశీల్దార్, సిబ్బందిపై ఫిర్యాదులు రావడంతో అధికారులు వివరణ కోరారు. సరైన సమాధానం లేకపోవడంతో సస్పెన్షన్ వేటు వేశారు. ఈ ఘటన మండలంలో చర్చనీయాంశమైంది

### శావల్యాపురం ఎమ్మార్వోగా బాధ్యతలు స్వీకరించిన

# అర్జున్ నాయక్

శావల్యాపురం మేజర్ న్యూస్

శావల్యాపురం మండల తాసిల్దార్ గా అర్జున్ నాయక్ శుక్రవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు గతంలో ఆయన రెంటచింతల మండలంలో తాసిల్దార్ గా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు.



## పేద పిల్లలకు విద్యను అందించడం శివశక్తి సంకల్పం..

- ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జీ.వి. ఆంజనేయులు

-పేద విద్యార్థులను శివశక్తి ఫౌండేషన్ ఆదుకుంటుంది : లీలావతి

వినుకొండ మేజర్ న్యూస్

విద్యలో ప్రతిభ కనబరుస్తున్న పేద విద్యార్థులకు ఉన్నత చదువును అందించే సంకల్పంతో శివశక్తి ఫౌండేషన్ ముందుకు సాగటం అభినందనీయమని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. గురువారం స్థానిక ఫౌండేషన్ కార్యాలయంలో చీఫ్ విప్ సతీమణి, ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి అధ్యక్షతన మెప్మా ఆర్పీల సమావేశం జరిగింది. చీఫ్ విప్ జీవి ఆంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్పీ మహిళలకు ఏర్పాటుచేసిన చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్నివిధాలా అభివృద్ధి చెందాలన్న సంకల్పంతో సీఎం చంద్రబాబు అనేక ప్రోత్సాహకాలను అందిస్తున్నారని, కోట్లాదిమంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఎన్డీఏ ప్రభుత్వానికి సహకారం అందించాలని కోరారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా పేద ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తుందని, పేద విద్యార్థులకు ఉన్నత చదువుకై సహాయం చేయడంలో లీలావతి ప్రత్యేక దృష్టి సాధించాలని ఆయన సూచించారు. ఫౌండేషన్ చైర్మన్ లీలావతి మాట్లాడుతూ విద్యలో ప్రతి పని కనబరిచి రాణించే పేద విద్యార్థులకు



ఫౌండేషన్ సహాయ సహకారాలు అందించి అండగా నిలుస్తుందన్నారు. పేద కుటుంబాలు పడుతున్న ఇబ్బందులను తమ దృష్టికి తీసుకొస్తే శివశక్తి ఫౌండేషన్ ద్వారా ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. తక్కువ జీతంతో కష్టపడి పనిచేస్తున్న మెప్మా ఆర్పీ మహిళలు ధైర్యంగా ఉండాలని, మీ పిల్లలకు మంచి విద్యను అందించి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని, ఉన్నత విద్యకై ఫౌండేషన్ తగిన సాయం అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, నరసరావుపేట ఆర్డీవో మధులత మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్, క్లస్టర్ ఇంచార్జ్ పివి సురేష్ బాబు మెప్మా ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తాం

నరసరావుపేట మేజర్ న్యూస్:




34వ వార్డు బరంపేట సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ ఏరియా కార్యదర్శి కామ్రేడ్ సిహెచ్ సత్యనారాయణ రాజు, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య ఈ శాఖ సమావేశానికి మహిళా సమైక్య కార్యదర్శి ఎస్ దేవి అధ్యక్షునిగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన పోరాటాల సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. అదే విధంగా బరంపేటలో పేదలకి 2 సెంట్లు స్థలము ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు స్థానిక సమస్యల పైన సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని వారు అన్నారు. ఈ సమావేశంలో కాలిక అంకమ్మ స్వాతి చాందిని జ్యోతిబాయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ

## - కమిషనర్ పి శ్రీధర్



పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : పిడుగురాళ్ల పట్టణ ప్రజలకు విజ్ఞప్తి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడో శనివారం మన పిడుగురాళ్ల పట్టణంలో పరిసరాల పరిశుభ్రత కోసం పురపాలక సంఘం నిరంతరం కృషి చేస్తుందన్నారు మున్సిపల్ కమిషనర్ పర్వతనేని శ్రీధర్ అందులో భాగంగా ఈనెల మూడవ శనివారానికి సంబంధించిన కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల తొలగింపు పై ప్రత్యేక శ్రద్ధ పెట్టబడుతుంది. ఈ సందర్భంగా మీ ఇళ్లల్లో ఉన్న పాడైన టీవీలు, సెల్ ఫోన్లు, మిక్సీలు, చార్జర్లు ఇతర ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించడానికి పురపాలక సంఘం సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది మీ ఇళ్ల వద్దకు వస్తారు. కావున ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించి మీ ఇంటిని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు మీ వంతు భాగస్వామ్యం అందించగలరు.

### గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న

# యువనేత యరపతినేని నిఖిల్



పిడుగురాళ్ల ,మేజర్ న్యూస్: పట్టణంలోని క్రీస్తు లూథరన్ చర్చి నందు గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థనా లో పాల్గొన్న యువ నాయకులు యరపతినేని నిఖిల్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మానవాళి పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం..ఇది జీసస్ జీవితం మానవాళికి ఇచ్చిన సందేశం. దేశంలో, రాష్ట్రంలో మత ద్వేషం, అసహనం, విభజన ధోరణులు పెరుగుతున్న ఈ రోజుల్లో, సిలువపై తన త్యాగం ద్వారా క్రీస్తు సందేశం ఒక ఆశాకిరణం. ప్రేమ, కరుణ, క్షమాపణ శక్తిపై విశ్వాసం కోల్పోవద్దని యేసు మనకు నేర్పించిన విషయాన్ని ఈ ఆశీర్వాదకరమైన రోజు మనందరికీ గుర్తు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు పాండురంగ శ్రీను, పిల్లి చెన్నారావు, మంద దేవిడ్, వడవల్లి సర్వేశ్వరరావు, టీడీపీ రూరల్ అధ్యక్షుడు గండికోట వెంకటేశ్వర్లు, నడికుడి వెంకటేశ్వర్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో అంబరాన్నంటిన సంబరాలు..

- ఘనంగా ఎమ్మెల్యే జూలకంటి జన్మదిన వేడుకలు.



వెల్దుర్తి, మేజర్ న్యూస్ :

మండల కేంద్రంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి జన్మదిన్నాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. అర్ధ రాత్రి తరువాత పెద్దఎత్తున తరలి వచ్చిన ప్రజలు, అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు భారీ కేకులను కట్ చేసి.., ఎమ్మెల్యే జూలకంటికి శుభాకాంక్షలు తెలిపారు. భారీ బాణాసంచలు కాల్చి.., వేడుకలు చేసుకున్నారు. ముందుగా ఎమ్మెల్యే సతీమణి శోభారాణి, తనయుడు జూలకంటి గౌతమ్ రెడ్డి, యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డిలు బ్రహ్మారెడ్డితో కేక్ కట్ చేయించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్దగా తరలి వచ్చిన అభిమానులు ఎమ్మెల్యే కు కేక్ తినిపించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో మాచర్ల నియోజవర్గ స్థాయి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# "పల్లె పండగ" జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్లబల్ల ప్రదర్శనలు

**వినుకొండ మేజర్ న్యూస్**

వినుకొండ మండలం మదమంచిపాటి వీరాంజనేయ స్వామివారి తిరుణాల సందర్భంగా మొదటిరోజు ఈరోజు వేలాదిమంది ప్రజలు సమక్షంలో ఒంగోలు జాతి ఎడ్ల బల్ల ప్రదర్శనలను శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ ఇఫ్ మరియు మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావులు పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ పోటీల నందు రెండు పళ్ళ ఎద్దులు ప్రారంభించారు. 650 కేజీల బండను రెండు పళ్ళ 23 జతలు ఎడ్లు పోటీలో పాల్గొన్నాయి.



గెలుపొందని వారికి మొదటి బహుమతి 28 వేల రూపాయలు రామినేని. చంద్రయ్య, జ్ఞాపకార్థం ఆంజనేయులు, వెంకటేశ్వర్లు. పెదకంచెర్ల అందజేశారు. రెండో బహుమతి 25వేల రూపాయలు చప్పిడి. వెంకటేశ్వర్లు, లింగారావు, జ్ఞాపకార్థం వీరాంజనేయులు, జంగా లపల్లి వారు అందజేశారు మూడవ బహుమతి 21 వేల రూపాయలు కూచిపూడి.

చిన్న వెంకయ్య,మంగమ్మ, జ్ఞాపకార్థం చిన్న వెంకటేశ్వర్లు, సర్పంచి జంగాలపల్లి వారు అందజేశారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు మక్కెన. వెంకట్రావు, ప్రెసిడెంట్ అనుమాలు. సుబ్బారెడ్డి, మాదాల. చిరంజీవి, కుంటా. కోటిరెడ్డి. జగ్గరెడ్డి, అక్కిరెడ్డి. అబ్బి రెడ్డి, కూచిపూడి. చిన్న. వెంకటేశ్వర్లు, సెక్రెటరీ చాగంటి. యోగేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ పావులూరి. సుబ్బారావు మాదినేని సుబ్బారావు ,నాగెండ్ల. వెంకట రామయ్య ,గరిమిడి. నారాయణ, మక్కిన. సుబ్బారావు, నంబూరి. కృష్ణారెడ్డి కూచిపూడి సుబ్బారావు, హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# సమానన్యాయం అందించడం ఆయన లక్ష్యం

**డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆలోచనా విధానం బీజేపీ సిద్ధాంతానికి దగ్గరగా ఉంది: పాక వెంకట సత్యనారాయణ**

**గుంటూరు మేజర్ న్యూస్ :**

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆలోచనా విధానం భారతీయ జనతా పార్టీ సిద్ధాంతానికి దగ్గరగా ఉంటుందని , డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రచించిన ఎకనమిక్ థియరీ ప్రకారమే ఈ రోజున భారతదేశ ఆర్థిక వ్యవస్థ నడుస్తుందని పాక వెంకట సత్యనారాయణ పేర్కొన్నారు.బీజేపి జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు అధ్యక్షతన భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి పక్షోత్సవాల్లో భాగంగా గురువారం సమగ్ర విశ్లేషణ వివిధ రంగాలకు సంబందించిన మేధావులు, ప్రముఖులు పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం స్థానిక రాజేంద్రనగర్ లోని గొట్టిపాటి కల్యాణ మండపం నందు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ పాకా వెంకట సత్యనారాయణ అతిథిగా మాజీ శాసన సభ్యులు దారా సాంబయ్య విచ్చేసారు.భారత దేశ రూపాయి మీద గాంధీ బొమ్మతో పాటు ఎకనమిస్ట్ అయిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఫోటో కూడా ముద్రించాలని , భారతదేశ సగటు మనుషుల, అనేక భాషలు , అనేక ప్రాంతాలు , భిన్న సంస్కృతులు వారి నుంచి అనేక ఇబ్బందులు ఎదుర్కొని అందరికీ అనుసరణీయమైన రాజ్యాంగాన్ని ఇతర కమిటీ సభ్యులు ఉన్నా కూడా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ తమ భుజస్కంధాలపై వేసుకుని రచించారని, దేహం ముక్కలైన దేశం ముక్కలవకూడదని సర్దార్ వల్లభాయ్ పటేల్ నినాదాన్ని అంబేద్కర్ ఏకీభవించారన్నారు. మాజీ శాసనసభ్యులు దారా సాంబయ్య మాట్లాడుతూ సమసమాజ స్థాపన కోసం అంబేద్కర్ కృషి చేశారు.



అన్ని వర్గాల వారికి సమానన్యాయం అందించడం ఆయన లక్ష్యం అదే ఆదర్శంగా బిజెపి పార్టీ ప్రజల కోసం పని చేస్తుందన్నారు.

జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు జూపూడి రంగరాజు, యడ్లపాటి రఘునాదబాబు, జిల్లా ఇంచార్జి రామకృష్ణారెడ్డి, అంబేద్కర్ జయంతి పక్షోత్సవాల ప్రోగ్రాం కన్వీనర్స్ పాండురంగ విఠల్, దారా అంబేద్కర్, వైవీ సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్ గౌడ్,భీమినేని చంద్ర శేఖర్, యడ్లపాటి స్వరూపారాణి, పాలపాటి రవి కుమార్, ఈదర శ్రీనివాస్ రెడ్డి, కొక్కెర శ్రీనివాస్ యాదవ్, తోట రామకృష్ణ, జంధ్యాల రామలింగ శాస్త్రి, పారిశ్రామిక వేత్తలు, చార్టెడ్ అకౌంటెంట్స్, లాయర్లు, డాక్టర్లు, కళాకారులు తదితరులు పాల్గొనగా రాజ్యాంగ పీఠిక ను ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

# గుర్రం జాషువా సమాధిని సందర్శన ప్రదేశంగా మార్చేందుకు కృషి

**గుంటూరు మేజర్ న్యూస్ :**



గుర్రం జాషువా సమాధి వద్ద మద్దిరాల మేని గర్నెపూడి సుధాకర్ సురేష్ లునివాళులర్పించారు. గుర్రం జాషువా సమాధిని గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నూతన సమాధిని నిర్మాణం చేపట్టి కొంతమేర పనుల్లో పూర్తి చేయడం జరిగింది . తర్వాత వచ్చినటువంటి వైఎస్ వైఆర్సిపి ప్రభుత్వంలో నిర్మాణ పనులను ఆపేసి పూర్తిగా అస్తవ్యస్తంగా ఆ సమాధి నిర్మాణాన్ని గతంలో ఏ విధంగా ఉందో అట్లనే ఉంచటం జరిగింది చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి సమాధి నిర్మాణ పనులను మరల కొనసాగిస్తామని తెలియజేస్తున్నాం అని అన్నారు. అంతేకాకుండా ఈ బరియల్ గ్రౌండ్ చూసినప్పుడు పూర్తిగా సమాధులతో నిండిపోయి ఎవరైనా కొత్త వ్యక్తి మరణించినప్పుడు భూస్థాపిత కార్యక్రమానికి స్థలం లేక చాలా ఇబ్బందులు పడుతున్నటువంటి పరిస్థితి గతంలో చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని వెళ్ళినప్పుడు ఆయన వెంటనే స్పందించి గుంటూరు సమీపంలో 17 ఎకరాల భూమిని కేటాయించి కలెక్టర్స్ కి వెంటనే ఆర్డర్స్ ఇవ్వటం జరిగింది కలెక్టర్ కూడా వెంటనే స్పందించి 17 ఎకరాలు భూమిని నగరపాలక సంస్థ అధికారులకు కేటాయించి ఆ 17 ఎకరాలను జీఎంసీ అధికారులకు అప్పచెప్పడం జరిగింది. దాని చుట్టూ కూడా ఫెన్సింగ్ చేసి బ్యూటిఫికేషన్ చేయాలని కోరారు.

## మహాకవి గుర్రం జాషువా సమాధిని దర్శించి ఘన నివాళులర్పించిన మాజీ మంత్రి డొక్కా



**గుంటూరు మేజర్ న్యూస్ :**

ఈస్టర్ పర్వదినం పురస్కరించుకొని ఆనందపేటలోని మహాకవి గుర్రం జాషువా సమాధిని మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాదరావు దర్శించి గురువారం ఘన నివాళులర్పించారు. ఆనందమాయుడైన యేసు క్రీస్తు బాటలో అందరూ నడిచి మంచి వారుగా సమాజం లో మెలగాలనిమాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాదరావు పేర్కొన్నారు. అలాగే దళిత జాతి దాస్య శృంఖలాలను విడిపించి దళిత జాతి ఔన్నత్యం కోసం , వారి జీవన విధానాలని మార్చడం కోసం ఎన్నో రచనలతో జాతిని మేల్కొలిపిన మహనీయుడు గా భారతీయచరిత్రలో నిలిచిపోతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జనసేవ సమితి నాయకులు అత్తోట జోసఫ్ కుమార్, హైకోర్టు అడ్వకేట్ గడ్డం ఎలీషా, సెక్రెటరీ అప్పారావు, దాసరి జాన్ బాబు, సొపాటి రమేష్, కడియం జేమ్స్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ లక్ష్మీ నారాయణ సహిత అష్టలక్ష్మి అమ్మవార్ల దేవస్థానములో ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



**నరసరావుపేట మేజర్ న్యూస్:**

నరసరావుపేట పట్టణంలోని ఎన్జీవో కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ నారాయణ సహిత అష్టలక్ష్మి అమ్మవార్ల దేవస్థానమును మాజీ శాసనసభ్యులు శ్రీ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, యన్నం రవీంద్రారెడ్డి ,నాగార్జున రెడ్డి రామకృష్ణారెడ్డి ,అచ్చిశివ కోటి, ఆళ్ల మణికంఠ రెడ్డి ,తురక నాగుల్ మీరా,బహుదూర్ శివరాత్రి అశోక్ తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుడ్ ఫ్రైడే ప్రార్థనల్లో లావు శ్రీకృష్ణ దేవరాయలు



**నరసరావుపేట మేజర్ న్యూస్:**

ఈరోజు గుడ్ ఫ్రైడే సందర్భంగా అమరావతి మండలం, లేమల్లె గ్రామంలో నిర్వహించిన ప్రార్థనల్లో టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు పాల్గొనడం జరిగింది, అనంతరం గ్రామస్తులతో సమావేశం అయ్యి గ్రామ అభివృద్ధి అంశాలపై చర్చించడం జరిగింది.

## గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు

**నరసరావుపేట మేజర్ న్యూస్:**

కాకినాడలో గోల్డ్ బులియన్ మార్చంట్ అధ్యక్షులు టీడీపీ నాయకులు కపిలవాయి విజయ కుమార్ అల్లుడు గృహప్రవేశ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు శుక్రవారం పాల్గొన్నారు వారికి శుభాకాంక్షలు తెలియజేసారు

## క్రికెట్ టోర్నమెంట్లో గుంటూరు జర్నలిస్టుల ప్రతిభ



**గుంటూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం మూలపాడు ఏసీఏ క్రికెట్ గ్రౌండ్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జర్నలిస్టుల క్రికెట్ పోటీలలో గుంటూరుకు చెందిన జర్నలిస్టులు క్రికెట్ టోర్నమెంట్ ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను శ్యాప్ చైర్మన్ రవి నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. ఆంధ్రప్రభ విలేకరి పెంజర్తి రాజేష్ (35 పరుగులు , రెండు వికెట్లు) తో పాటు ఐ %డ%పి ఆర్ వీడియో జర్నలిస్ట్ పుల్లం శెట్టి ఉదయ్ కుమార్ (26 పరుగులు )లు చేసి వాళ్ల జట్టు గెలుపు కోసం కృషి చేసినందుకు గాను శ్యాప్ చైర్మన్ రవి నాయుడు అభినందించారు. నిరంతరం పని ఒత్తిడితో జీవించే జర్నలిస్టులకు ఈ క్రీడలు ఎంతో ఉపశమనాన్ని ఇస్తాయని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ తో పాటు కేశినేని చిన్ని తో పాటు , ఐ & పిఆర్ ఏఈ వెంకటేశ్వర్లు, రవి, శివ శ్రీనివాసు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు మార్కెట్ యార్డ్ చైర్మన్‌ను అభినందించిన ఎమ్మెల్యే రామాంజనేయులు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ప్రత్తిపాడు మార్కెట్ యాడ్ చైర్మన్గా నియమితులైన బొందలపాటి అమరేశ్వరి జిల్లా కార్యదర్శి చట్టాల త్రినాధ్ మండలాధ్యక్షులు వట్టి చెరుకూరు మండల అధ్యక్షులు ప్రతిభ నారాయణ నందిపాడు అధ్యక్షుడు నరేంద్ర ప్రత్తిపాడు అధ్యక్షులు సాంబశివరావు కాకుమాను మండల అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్‌రావు, పుప్పాల పూర్ణ చంద్రరావు ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామాంజనేయులుకి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రేమ, త్యాగానికి చిహ్నం గుడ్ ఫ్రైడే

- క్రీస్తు మార్గం అనుసరణీయం
- వెస్ట్, ఈస్ట్ ప్యారిస్ చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నసీర్
- ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మజ్జిగ, వాటర్, ఫ్రూటీ ప్యాకెట్లు పంపిణీ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుడ్ ఫ్రైడే దుఃఖానికి మాత్రమే కాదు.. లోతైన ప్రేమ, నిరీక్షణకు చిహ్నమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం గుంటూరులోని వెస్ట్, ఈస్ట్ ప్యారిస్ చర్చిలలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుడ్ ఫ్రైడే ఏసు ప్రాణార్పణ దినమే కాదని, అత్యున్నతమైన ఓర్పు, అంతులేని త్యాగానికి నిదర్శనమని చెప్పారు. అలాంటి పవిత్రమైన గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రీస్తును స్మరించుకోవడం గొప్ప విషయమని అన్నారు. అనంతరం వెస్ట్ ప్యారిస్, ఈస్ట్ ప్యారిస్ చర్చిల వద్ద నాలుగు వేల చొప్పున మజ్జిగ ప్యాకెట్లు, ఫ్రూటీ బాటిల్స్, వాటర్ ప్యాకెట్లు ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. అనంతరం సుద్దపల్లి డొంక వద్ద శ్మశాన వాటికకు వెళ్లి క్రిస్టియన్ సోదరులతో మాట్లాడారు.



క్రీస్తు బోధనల సారాంశాన్ని వారితో చర్చించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతానికి వచ్చిన వారికి మజ్జిగ ప్యాకెట్లు, వాటర్, ఫ్రూటీ బాటిళ్లు పంపిణీ చేశారు. క్రీస్తు చూపిన మార్గం నిస్వార్థ ప్రేమ, క్షమను నేర్పుతుందని చెప్పారు. మన జీవితాల్లో స్వార్థాన్ని విడిచి, ఇతరుల పట్ల ప్రేమతత్వం కలిగి ఉండాలని సూచించారు.

# సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం : జవ్వాది కిరణ్ చంద్

**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్)తో నియోజకవర్గం లోని ఎందరో పేదల ప్రాణాలు కాపాడుతున్నామని మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ అన్నారు. మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెదవడ్లపూడిలో ఇరువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శుక్రవారం ఆయన టీడీపీ నేతలతో కలసి అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు చైర్మన్ కిరణ్ చంద్ మాట్లాడుతూ.. పెదవడ్లపూడి కి చెందిన సాదం వెంకాయమ్మ కు రూ.60వేలు, మోపర్తి నాగేశ్వరరావుకు 37,878ల చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల



ప్రాణాలు నిలబడుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్దిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు కు, మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ తోటపార్థసారథి , గ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, సీనియర్ నాయకులు మాదల రమేష్ బాబు, జాలాది సందీప్,చిట్టి బొమ్మ వెంకటేశ్వరావు, మీనిగ వెంకటేష్, బొర్రా శ్రీకాంత్, గడ్డిపాటి సాంబశివరావు, బొర్రా శ్రీకాంత్, కంచర్ల బద్రి, షేక్ బాజీ, బుర్ర ధనరాజ్,ఓంకార్, తదితరులు పాల్గొన్నారు.

# కె.ఎల్.యులో ఘనంగా ప్రపంచ వారసత్వ దినోత్సవం

**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** ఏ దేశం యొక్క మూలాలను, ఉనికిని తెలుసుకోవాలన్నా ఆ దేశం యొక్క సంస్కృతీ, వారసత్వాలే మూలాధారాలని నెల్లూరు జిల్లా డిప్యూటి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ యన్.వి.రమణ అన్నారు. వరల్డ్ హెరిటేజ్ డే సందర్భంగా కె.ఎల్.యూనివర్సిటీ బి.ఏ.(ఐ.ఏ.ఎస్) విభాగం ఆధ్వర్యంలో వికసిత భారత్-భారతీయ వారసత్వం-సంస్కృతి అనే అంశంపై జరిగిన సదస్సుకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు అయిదువేల సంవత్సరాల సంస్కృతీ ,వారసత్వ,నాగరికతలు కలిగిన అఖండ భారతదేశం గొప్పతనాన్ని ఈ దేశ పౌరులుగా తెలుసుకోవడం నేటి యువతరం కనీస బాధ్యత అన్నారు. ప్రపంచంలో భారతీయ సంస్కృతికి ఒక విశిష్ఠ స్థానంవుందని,మానవ సంబంధాలను,మానవతా విలువలను ప్రపంచానికి చాటి చెప్పిన సంస్కృతి భారతీయ సంస్కృతి అన్నారు. మరో ముఖ్య అతిధిగా హాజరైన పురావస్తుశాఖ మరియు మ్యూజియంస్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.స్వామి నాయక్ మాట్లాడుతూ మన దేశ సంస్కృతికి గుర్తుగా వున్న ఎన్నో కళాఖండాలు, శిల్పాలు, చిత్రలేఖనాలు, కట్టడాలను, స్థూపాలను, ఆలయాలను, చిహ్నాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వందల కోట్లతో పరిరక్షిస్తున్నాయన్నారు. ఆదిమ మానవుడి నుండి ఆధునిక మానవుడి వరకు వారి జీవన పయనంలో చోటుచేసుకున్న అనేక ఘట్టాలకు సంబంధించిన ఆధారాలను బాపు మ్యూజియం భద్రంగా



పరిరక్షిస్తోందన్నారు. వివిధ మత సంస్కృతులకు సంబంధించిన శాసనాలు, పనిముట్లు,చైనా,రోమన్ కళాఖండాలు ఇప్పటికీ భద్రంగా ప్రభుత్వాలు కాపాడుతున్నాయన్నారు. ప్రధాన వక్తగా పాల్గొన్న ఆంధ్ర లొయోలా కళాశాల విశ్రాంత ఉపప్రాచార్యులు డాక్టర్. గుమ్మా సాంబశివ రావు మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో వర్ణించబడిన వివాహ, కుటుంబ, రాజకీయ, జానపద, నాట్య, నాటక, సంగీత సంస్కృతులను గురించి సోదాహరణంగా వివరించారు. సభకు అధ్యక్షత వహించిన బి.ఏ.(ఐ.ఏ.ఎస్) విభాగం అధిపతి డాక్టర్ బి.శివనాగయ్య మాట్లాడుతూ యునెస్కో అధికారకంగా ప్రతియేడు ఏప్రిల్,18 న ప్రపంచ వారసత్వ దినోత్సవంగా ప్రకటించిందనీ, ఐ.ఏ.ఎస్ పరీక్షలకు కు ప్రిపేరయ్యే విద్యార్థులకు ఇలాంటి విషయాలపై అవగాహన చాలా అవసరమన్నారు. భారతీయ వారసత్వం నుండి వివిధ వాదాల వరకు,అమ్మ భాష నుండి ఆర్టిఫిషియల్ ఇంటిలిజన్స్ వరకు, సానుకూల దృక్పథం నుండి సేవా దృక్పథం వరకు వున్న అనేక విషయాలపై విద్యార్థులకు నిష్ణాతుల చేత సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి. పార్థసారధివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగంఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, విభాగ ఉప అధిపతి డాక్టర్.కె. అనిల్ కుమార్, డాక్టర్.అద్దంకి ప్రజాపతి తదితరులు పాల్గొన్నారు.


నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

సూర్య
www.suryaa.com

పి. బాలు (చిన కొండయ్య) – బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777
జి.శ్రీనివాసరావు – గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987
ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) – స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466
ఎం.ఏడుకొండలు – సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి సెల్ : 9030880455
జి.హిరణ్మాయి(కన్నల్) – నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్
చెట్టిపోగు కాశి – దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9963343327
శేషగిరి రాజు – మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201
వై.ఏసుబాబు – గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872
బి.పూర్ణచంద్రరావు – సత్తెనపల్లి రిపోర్టర్ సెల్ : 9866246951
చెవుల రంగారావు – మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635
యం.కృష్ణ – మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149
వి.రవికుమార్ – తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200
డి. చైతన్య – వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453
ఎస్.కె.రఫీ – చిలకలూరిపేట ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 99493352147
జి.ఏలియా – ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959
బి.సాంబశివరావు – రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676
రమేష్ – దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780
ఎస్.వెంకటేశ్వర్లు – పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840
కె.నాగరాజు – రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000
డి.రమేష్ – ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898
పి.లక్ష్మీనారాయణ – నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953
ఎస్.కె. రవూఫ్ – శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737
అక్కిరెడ్డి – నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987
లక్ష్మీనారాయణ – రెంటచింతల రిపోర్టర్ సెల్ : 800079075
వి.వెంకటరెడ్డి – బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 80191 99991
పి.వెంకటేశ్వర్లు – దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858
టి.శ్రీకాంత్ – వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723
ఎస్.విజయభాస్కర్ – గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538
షేక్ నాగూర్ – నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300
ఎం.కోటేశ్వరరావు – మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169
సి.హెచ్.ప్రసాద్ – గుంటూరు సిటీ రిపోర్టర్ సెల్ : 8125309319
పి.ఆనంద్ – వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239
జి.బాలాజీ – తాడికొండ రిపోర్టర్ సెల్ : 9603424824
రమేష్ – నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600
తేళ్ల రవీంద్రబాబు – గుంటూరు రిపోర్టర్ సెల్ : 7396234032

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.